July 2017 జూలై 2017

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties make anarchy Duties without rights make slavery*
- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## విజయవాడ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 62వ సర్వసభ్య సమావేశం




**24.6.2017న** విజయవాడ పిబి సిద్ధార ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ఎస్.బి.ఐ. స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటి 62వ వార్షిక సర్వ సభ్య సమావేశం మరియు మన సర్కిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కా॥ కె.సూర్య నారాయణ రాజు గారి పదవి విరమణ సన్మాన సభ జరిగాయి.

ఈ కార్యక్రమానికి ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి. ప్రెసిడెంట్ కా॥ రాధాకృష్ణన్, జనరల్ సెక్రటరీ కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ మరియు సర్కిల్ సెంట్రల్ కమిటీ సభ్యులు ఇంకా మిగిలిన మాడ్యూళ్ళ కోపరేటివ్ క్రెడిట్ సొసైటి ప్రెసిడెంట్‌లు, సెక్రటరీలు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

విజయవాడ కోపరేటివ్ క్రెడిట్ సొసైటి అధ్యక్షులు కా॥ వై.వేణుగోపాల్‌గారు తమ అధ్యక్ష ఉపన్యాసములో సొసైటీకి యూనియన్ తరుపు నుండి లభిస్తున్న సహాయసహకారాలు, గైడెన్స్ గురించి మాట్లాడారు. విజయవాడ సొసైటి విజయవంతంగా నడవడానికి జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శర్మ తోడ్పాటు ఎంతో ఉందని, సమయానికి తగు సూచనలు సలహాలు యూనియన్ నుండి అందుతూ ఉండటం వల సొసైటీ నిర్వహణ సాఫీగా సాగుతోందని అందుకు జనరల్ సెక్రెటరీకి కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ వి.వి.యస్.ఆర్. శర్మ మాట్లాడుతూ దివంగత నేత కామ్రేడ్ తారక్‌నాథ్‌గారు మన స్టాఫ్ యూనియన్‌ని బలోపేతం చేసిన తీరు, సభ్యుల్ని ఉత్తేజితం చేసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందేలా చేసిన ఆయన నాయకత్వ శైలిని గూర్చి వివరిస్తూ ప్రస్తుత సభ్యులు మరియు రాబోయే తరాలకు చెందిన నూతన సభ్యులు ఆ గొప్ప నాయకుని గురించి తెలుసుకొనే విధంగా ఆయన వర్ధంతి అయిన జూన్ 20వ తారీఖున మన 'యూనియన్ డే'గా పాటించాలని నిర్ణయించడం జరిగింది అని చెప్పారు.

అలాగే ప్రతి సంవత్సరము జూన్ 20వ తారీఖున 'యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ'లో భాగంగా కా॥ తారక్‌నాథ్ స్మృతిలో సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి 'యూనియన్ డే' సందర్భంగా తాడిగడప గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు యూనియన్ తరపున ఒక వాటర్ కూలర్‌ను మరియు విద్యార్థులకు నోటు పుస్తకాల్ని అందజేసారు.

ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ మాట్లాడుతూ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలలో ఋణం తీసుకున్న సభ్యులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా చేయాలని కామ్రేడ్ తారక్ నాథ్ హయాం నుండి యూనియన్ చర్యలు తీసుకుంటున్నదని, కామ్రేడ్




**ప్రతిఫలాపేక్ష లేక సహాయపడేవాడే నిజమైన మిత్రుడు.**




మురళి కాలంలో ఈ చర్యలు మరింత బలం పుంజుకోగా ప్రస్తుత నాయకత్వం సభ్యులందరి సహాయసహకారాలతో దాన్ని కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. అందులో భాగంగా బెనొవలెంట్ ఫండ్ రూపంలో రూ.10,000/-ను మరణించిన సభ్యుల కుటుంబాలకు అందచేయడం, అలాగే సంవత్సరానికి రూ.750/- చొప్పున ఎన్ని సంవత్సరాలు సొసైటీ సభ్యులుగా ఉంటే అన్ని సంవత్సరాల మొత్తాన్ని రిటైర్మెంట్ ఫండ్ కింద పదవి విరమణ సందర్భంగా సభ్యులకు అందచేయడం మరియు సభ్యులు తీసుకొనే ఋణం మీద వడ్డీని 10శాతం నుండి 9.5 శాతానికి తగ్గించడం మొదలగు నిర్ణయాలను సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తీసుకున్నారని, ఈ సర్వసభ్యసమావేశం ఆమోదించితే వాటిని అమలులోకి తీసుకొని రావచ్చునని తెలిపారు. దీనితో సభ్యులు కరతాళ ధ్వనులతో తమ ఆమోదాన్ని తెలియజేశారు.

జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ కా॥ సూర్యనారాయణరాజు రిటైర్ అవుతన్నందున యూనియన్ నాయకత్వంలో ఆ లోటు పూడ్చలేనిదని అంటూ అంకితభావంతో ఇన్ని సంవత్సరాలుగా ఆయన నడుచుకున్న తీరు ఖచ్చితంగా కొత్తతరం నాయకులందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. యూనియన్‌ని ఈ ప్రాంతంలో ఎంతో సంఘటిత పరచి మరెంతో బలోపేతం చేసి రాజుగారు నిష్క్రమిస్తున్నారని, అందుకు వారికి తన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులు కామ్రేడ్ రాధాకృష్ణన్‌గారు, కె. సూర్యనారాయణ రాజు గారి సేవలను కొనియాడారు. యూనియన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనే పదవి ఇప్పటి వరకు లేదని, రాజుగారు సభ్యులని చైతన్యపరచి ఏకతాటిపైకి తీసుకొచ్చి యూనియన్‌ని బలోపేతం చేసిన తీరు, చిరకాలం నుండి యూనియన్ యొక్క దాదాపు అన్ని కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొని తన వంతు సేవలని అందించిన బాధ్యతాయుత వ్యక్తిత్వాన్ని గమనించి ఆయనను సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు.

విజయవాడ ఆర్.బి.ఒ.-2 రీజనల్ మేనేజర్ శ్రీ యస్.రవికుమార్ గారు మాట్లాడుతూ ఈ నెలలో రిటైర్ కాబోతున్న కా॥ సూర్యనారాయణ రాజు గారు భీమవరం రీజియన్‌లో కొత్తగా నియమితులైన సిబ్బందికి బ్యాంక్ పని పరిస్థితులపై చక్కని అవగాహన కల్పించి వారిని బాధ్యత గల సిబ్బందిగా తీర్చిదిద్దారని తెలియజేశారు. రాజుగారు భీమవరం ప్రాంతంలో ఒక పెద్ద దిక్కుగా ఉండి యాజమాన్యం, సిబ్బంది అవగాహనతో పని చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడేలా క్రియాశీలక పాత్ర వహించారని తెలియజేశారు.

డి.జి.యస్. కా॥ ప్రకాష్ మాట్లాడుతూ యూనియన్ కష్టకాలంలో వున్నప్పుడు విజయవాడ మాడ్యూల్‌లో కా॥ రాజుగారు వ్యవహరించిన తీరు అద్వితీయం అని, ఆయన రిటైర్‌మెంట్‌తో యూనియన్ కార్యకలాపాలలో ఒక మంచి మిత్రుణ్ణి కోల్పోతున్నానని చెప్పారు.

కామ్రేడ్ కె.సూర్యనారాయణరాజు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను యూనియన్ సెంట్రల్ మరియు వర్కింగ్ కమిటీ నాయకులు, కోపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ వారు మరియు ఇతర ముఖ్య నాయకులు ఎంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 2002 మరియు 2003 సంవత్సరాలలో విజయవాడ మాడ్యూలు యూనియన్ నాయకత్వంలో తీవ్ర సమస్యలు, గందరగోళ పరిస్థితులు నెలకొన్నపుడు యూనియన్‌ని ఏకతాటిపై తేవడానికి విశేషమైన కృషి సల్పినట్లు పేర్కొని అభినందించారు.

కామ్రేడ్ సూర్యనారాయణ రాజు గారు మాట్లాడుతూ కామ్రేడ్ తారక్‌నాథ్ సమయంలో తనకు ఆయన నుండి ఎంతో ప్రోత్సాహం లభించిందని తరువాత కామ్రేడ్ మురళిగారు కూడా ఎంతో సహకరించారని, ప్రస్తుతం వి.వి.యస్.ఆర్.శర్మ గారు తనకు పూర్తి సహాయసహకారాలు అందించారని అలాగే విజయవాడ మాడ్యూలు యూనియన్ నాయకులు అన్ని విషయాలలోనూ అండదండగా ఉన్నారని, ఇలా నాయకుల నుండి యూనియన్ సభ్యుల నుండి, యూనియన్ నుండి తనకు లభిస్తున్న విశేషమైన మద్దతు వల్లనే తాను యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎదగ గలిగానని అన్నారు. ఇదంతా తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెపుతూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆద్యంతం దిగ్విజయంగా జరిగిన ఈ కార్యక్రమానికి చివరిగా ఎస్.బి.ఐ. మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ, విజయవాడ ఉపాధ్యక్షులు కామ్రేడ్ డి.యస్.పేరిశాస్త్రి వందన సమర్పణ చేశారు.

# SBISUHC హెడ్ క్వార్టర్స్ డి.జి.యస్. కా॥ పి. భాస్కర్‌రావు పదవీ విరమణ




SBISUHC హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ పి.భాస్కర్‌రావుగారి రిటైర్మెంట్ సభ జూన్ 30, 2017న LHO కాంపౌండ్‌లో ఘనంగా జరిగింది. SBISUHC ప్రెసిడెంట్ కా॥ ఎన్. రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో A.O.-1 మరియు A.O.-2 నాయకులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, ఆఫీస్ బేరర్లు అందరూ పాల్గొన్నారు. కా॥ పి. భాస్కర్‌రావుగారితో తమకున్న అనుబంధాన్ని సమావేశంలో వ్యక్తపరిచారు.

కా॥ ఎన్. రాధాకృష్ణన్‌గారు మాట్లాడుతూ కా॥ పి. భాస్కర్‌రావు చాలా క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత కలిగిన నాయకుడు అని యూనియన్ పనిలో సమయపాలనకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారన్నారు. వ్యక్తిగతంగా కూడ తనకు మంచి మిత్రుడైన భాస్కర్‌రావుగారి పదవీ విరమణ అనివార్యమైనప్పటికీ బాధ కలిగించే అంశమన్నారు.

SBISUHC ప్రధాన కార్యదర్శి, NCBE సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మరియు ఫెడరేషన్ అధ్యక్షులు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారు మాట్లాడుతూ కా॥ భాస్కరరావుతో తనకు గల అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని సభ్యులతో పంచుకున్నారు.కా॥ భాస్కర్‌రావు నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్న వ్యక్తి అని అందువల్లనే NCBE Executive లో ఒక పోస్ట్ భర్తీ చేయవలసి వచ్చినప్పుడు రెండో ఆలోచనకు తావులేకుండా తాము కా॥ భాస్కర్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కా॥ భాస్కర్ ఇంకా సర్వీసులో ఉండినట్లైతే మరిన్ని ఉన్నత పదవులను పొందేవారన్నారు. బ్యాంక్‌లో చేరేటప్పుడే పదవీ విరమణ కూడ నిర్ణయించబడుతుందని ఇది అనివార్యమని అన్నారు.

2013లో తాను ప్రధాన కార్యదర్శి బాధ్యత చేపట్టిన వెంటనే సర్కిల్ ద్వైపాక్షిక సమావేశం ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన కలిగిందని, ఈ సందర్భంలో చర్చించవలసిన విషయాలను క్రోడీకరించడములో కా॥ భాస్కర్ సహాయం తనకు ఎంతో తోడ్పడిందన్నారు. తాను ఏ సమాచారం అడిగినా చెప్పినటైమ్‌కి, సంపూర్ణమైన సమాచారం అందించటం వలన మేనేజ్‌మెంట్‌తో మాట్లాడటం తనకు చాలా సులువు అయ్యేదన్నారు.

ఒక పనిని అప్పగిస్తే అది పూర్తయ్యే వరకు పట్టుదలగా పనిచేసేవారన్నారు. ముఖ్యంగా సభ్యుల సమస్యలు ఆయన దృష్టికి వస్తే పరిష్కరించేవరకు ఊరుకొనేవారు కాదన్నారు. దీనికి SCABలో సభ్యుల సమస్య పరిష్కారం ఒక ఉదాహరణగా చెబుతూ ఆ సమస్యను పరిష్కరించటంలో కా॥ భాస్కర్ చూపిన తెగువ ఎంతో ఉపయోగపడిందన్నారు.

కా॥ భాస్కర్ సమయపాలనకు చాల ప్రాముఖ్యాన్ని ఇచ్చే వ్యక్తి అని చెపుతూ తాను జనరల్ సెక్రటరీ అయిన తర్వాత మన యూనియన్ హౌస్ బులెటిన్ 'విజిలెంట్' పై ప్రత్యేక దృష్టి పెట్టానని, తన ఆలోచనలకు ప్రతిరూపంగా దానిని తీసుకురావటంలో కా॥ భాస్కర్‌రావు పాత్ర ముఖ్యమైనదన్నారు.

10వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం సమయంలో 'మెడికల్ ఇన్సూరెన్స్' అనే ఒక ముఖ్యమైన ఛాప్టర్‌ను తయారుచేసే బాధ్యత కా॥ భాస్కర్‌కు అప్పగించారని, అనేకమైన ఇతర ఒత్తిడిలు ఉన్నప్పటికీ ఆ పనిని సక్రమంగా పూర్తి చేశారన్నారు. భాస్కర్‌రావు రిటైర్మెంట్ వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయటం కష్టమైనా, అది అనివార్యమన్నారు. ఇటువంటి ఒక నాయకుడి సేవలను మనం గుర్తుంచుకోవటం అంటే ఆయనలోని మంచి లక్షణాలను, పద్ధతులను మనం కూడ అలవరచుకుని, ఆచరించడమనేది యూనియన్‌ను మరింత ముందుకు తీసుకువెళ్ళటమే అన్నారు.

SBISUHC హెడ్ క్వార్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కా॥ కె.యస్.రవీంద్రనాథ్, A.O.-1 వైస్ ప్రెసిడెంట్ కా॥ యం.రాధేశ్యాం, A.O.-2 వైస్ ప్రెసిడెంట్ కా॥ కె.వేణుగోపాల్,






A.O.-1 డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ ఆర్. శ్రీరాం, హెడ్ క్వార్టర్స్ DGS కా॥ కె. శ్రీనివాసశర్మ, తిరుపతి మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥ వి.వెంకటేశ్వర్లు, కా॥ పి. భాస్కర్‌రావుగారి స్నేహాన్ని, అనుభవాలను అందరితో పంచుకున్నారు.

కా॥ భాస్కరరావు తన స్పందనను తెలియజేస్తూ తాను 2003 ప్రత్యేక జనరల్ బాడీలో రీజనల్ సెక్రటరీగా వర్కింగ్ కమిటీలోకి వచ్చానని, తర్వాత అసిస్టెంట్ ట్రెజరర్‌గా మాడ్యూల్ ఆఫీసులో ప్రవేశించానన్నారు. అప్పుడు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారు మాడ్యూల్ డి.జి.యస్.గా ఉండేవారని, మొట్టమొదటిసారి తనకు మాడ్యూల్ ఆఫీసులో కా॥ శర్మగారి గైడెన్స్‌లో పనిచేసే అవకాశం లభించిందన్నారు. మెడికల్ బిల్స్, హౌసింగ్ లోన్స్ పని అప్పగించారని, అదే తన కెరీర్‌కు కీలకమైన దశ అన్నారు. ఆఫీస్ బేరర్‌గా అనేక విషయాలు నేర్చుకోవటానికి తనకు చక్కటి అవకాశం లభించిందని, అప్పటి డి.జి.యస్.గారి సూచనలను, ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించేవాడినన్నారు.

పని నేర్పించటం ఒకకళ అని, దానిలో మన ప్రెసిడెంట్ చాలా దిట్ట అన్నారు. హెడ్ క్వార్టర్స్‌కు ఆయన వచ్చిన సమయంలోనే HRMS ప్రవేశపెట్టారని, ప్రెసిడెంట్ గారి డైరెక్షన్‌లోనే HRMS, PPG వర్క్‌ను చేయగలిగానన్నారు.

అదేవిధంగా ఆఫీస్ బేరర్‌గా తన కెరీర్ మొత్తంలో సబ్-ఆర్డినేట్ నుండి క్లరికల్ పరీక్షకు బుక్‌లెట్ తయారు చేయటం ఒక ఛాలెంజ్‌గా నిలిచిందని, 10 రోజుల్లోనే దీన్ని తయారు చేసి, జి.యస్.గారి ముందు ఉంచానన్నారు. అది సభ్యులకు ఉపయోగకరంగా ఉండటంతో వారు ఎంతో సంతోషించారని, తన కష్టానికి ఫలితం వచ్చిందన్న తృప్తి కలిగిందన్నారు.

మరో ముఖ్యమైన సంఘటన - 2016-17 కొత్త రిక్రూట్‌మెంట్ చాలా పెద్ద బ్యాచ్. వారి పోస్టింగ్‌లతోనే ఇంటర్ మాడ్యూల్ ట్రాన్స్‌ఫర్ కూడా కలిపి ఉండటంతో ఇది కూడ ఇక సవాల్‌గా తీసుకుని పనిచేశానన్నారు. ఈ విధంగా పనిచేయటం కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారి దగ్గరనే నేర్చుకున్నానన్నారు. తన కెరీర్ మొత్తంలో తనకు సహాయ సహకారాలందించిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

కా॥ పి.భాస్కరరావు దంపతులకు హెడ్ క్వార్టర్స్, కాంపౌండ్‌లోని LHO, HMB, SCAB, CBH, NRI, CPPC బ్రాంచి లోకల్ సెక్రటరీల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం ఘనంగా జరిగింది.

## FASCINATING FACTS

- The softest known mineral is talc
- 'Orology' is the study of mountains
- 20% of China's plants are used in medicine
- 2/3 of the world's eggplants are grown in the US New Jersey
- It was once illegal to slam your car door in Switzerland
- The diameter of Jupiter is 152,800km (88 700 miles)
- The diameter of Earth is 12,756 km (7,926 miles)
- The diameter of the sun is 1,390,000km (865,000 miles)
- Mount Everest is 8.9km (5.5 miles) high
- Dolphin's can detect underwater sounds from 24 km (15 miles) away
- Dinosaurs lived on Earth for over 165 million years before they became extinct
- Jellyfish have been on Earth for over 650 million years
- Only pregnant females polar bears hibernate
- Some dinosaurs had tails over 13m (45 feet) long
- The strongest muscle in the body is the tongue.
- The word "lethologica" describes the state of not being able to remember the word you want.
- Camels have three eyelids to protect themselves from the blowing desert sand.
- TYPEWRITER is the longest word that can be made using the letters on only one row of the keyboard.
- Your stomach has to produce a new layer of mucus every two weeks or it will digest itself.
- The dot over the letter "i" is called a 'Tittle'.

## GENERAL TOP LEVEL DOMAIN

State Bank of India has re-branded its corporate website as "bank.sbi" from the earlier. "sbi.co.in", "bank.sbi" is the highest domain protocol known as gTLD (Gross Top Level Domain). With this SBI has become the first banking organisation in India to use a gTLD for its internet presence. This is expected to provide enhanced security to its customers.

**What is gTLD?**

Generic top level domains (gTLDs) are one of the categories of top level domains (TLDs) maintained by the Internet Assigned Numbers Authority (IANA) for use in the Domain Name System of the Internet. A top level domain is the last label of every fully qualified domain name.

Historically, the group of generic toplevel domains included domains, created in the early development of the domain name system, that are now sponsored by designated agencies or organizations and are restricted to specific types of registrants.

| Historical Generic TLDs | |
|---|---|
| **Domain** | **Intended Use** |
| com | Mainly for commercial entities, but unrestricted |
| org | Originally for organizations not clearly falling within the other gTLDs, now unrestricted |
| net | Originally for network infrastructures, now unrestricted |
| edu | Educational use, but now primarily for US third level colleges and universities |
| gov | Governmental use, but now primarily for US governmental entities and agencies |
| mil | Military use, but now primarily for US military only |

**Potential Benefits of operating a new gTLD**

1. Entrepreneurship - We can create our own business model and establish accessibility policies for our TLD.
2. Secured - Tighter security could be established.
3. Increased control - Can frame own rules and set price.
4. Innovative marketing opportunity - can build better hrand definition and trust.
5. Innovative business models. When new gTLDs combine with other emerging Internet technologies, such as IPv6, RFID chips, and cloud computing, new products and services are possible.
6. Internationalized Domain Names (IDNs) - Increase the market reach by making the Internet completely accessible to users whose local languages use non-Latin characters.
7. Bring together your geographic area. Celebrate your local citizens, commerce, activities, and culture with a geographic TLD.

**D.S. Peri Sastry,** Vigilant Committee Member

## అభినందనలు



విజయనగరం బ్రాంచిలో అప్పారావు ఆర్మ్‌డ్ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. డ్యూటీలో ఉన్న సమయంలో బ్రాంచ్ టేబుల్ పై రూ. 100/- పేకెట్ (10,000) కనబడగా దానిని వెంటనే లోకల్ సెక్రటరీకి అందజేశారు. లోకల్ సెక్రటరీ సహకారంతో సంబంధిత కస్టమర్‌ను గుర్తించి, విచారణ జరిపి, ఇంఛార్జ్ బ్రాంచి మేనేజర్ గారి సమక్షంలో కస్టమర్‌కి అందజేశారు. శ్రీ అప్పారావు గారి నిజాయితీ, నిబద్ధతకు, 'విజిలెంట్' అభినందనలు తెలియజేస్తున్నది.

# బ్యాంకింగ్ సేవల్లో విప్లమాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన డిజిటల్ బ్యాంకింగ్

**గ**తంలో ఎన్నడూ లేనంత వేగంగా భారతదేశం శాస్త్ర సాంకేతిక విజ్ఞానరంగంలో పురోగమిస్తూ కొత్తపుంతలు తొక్కుతోంది. వాణిజ్య, సామాజిక రంగాల్లో కూడా గతకాలపు భావనలకు స్వస్తిపలుకుతూ సరికొత్త సృజనాత్మక విధానాలకు స్వాగతం పలికే శక్తులు, నాయకత్వ స్థానాలను అధిరోహించాయి. భారతదేశాన్ని ఆర్థిక, పారిశ్రామిక ప్రగతి పథం మీద ముందుకు నడిపించడానికి భారీప్రణాళికలు సిద్ధంకావడంతోపాటు 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' లాంటి నినాదాలు యువతను ఆకర్షిస్తున్నాయి.

దేశం నలుమూలలా విస్తరించిన ఇంటర్నెట్ ప్రభావంతో అత్యాధునిక డిజిటల్ చెల్లింపు సిస్టమ్స్ అతి స్వల్ప వ్యవధిలో జనబాహుళ్యంలోకి చొచ్చుకెళ్తున్నాయి. 'ఈ-కామర్స్' ఇటీవలి కాలంలో చాలా విజయవంతం కావడానికి కార్డ్ చెల్లింపులు, ఎలక్ట్రానిక్ ఫండ్ బదిలీలు, చెల్లింపు గేట్‌వేలు, ఈ-పేమెంట్స్, స్మార్ట్ కార్డ్స్, మొబైల్ మనీ వ్యాలెట్స్ తదితర డిజిటల్ చెల్లింపు టెక్నాలజీలే కారణమని చెప్పవచ్చు. ఈ డిజిటల్ సాంకేతిక విజ్ఞానం ఫలితంగానే అంతర్జాతీయ వాణిజ్యంలో అత్యంత ప్రభావవంతమైన ఆర్థిక, పారిశ్రామిక శక్తులతో పోటీపడటానికి భారతదేశం సర్వసన్నద్ధంగా నిలబడగలిగిందన్నది ఒక వాదన.

డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా భవిష్యత్తులోకి నెమ్మదిగా ప్రయాణించడంకాకుండా శరవేగంతో దూసుకు వెళ్లగలుగుతున్నాం. డిజిటల్, మొబైల్ బ్యాంకింగ్‌లను అనుసరించాలా? వద్దా? అని ఎంపిక చేసుకునే పరిస్థితి ఇప్పుడు బ్యాంకులకులేదు. పోటీని తట్టుకొని మార్కెట్‌లో నిలబడాలంటే ఆ రెండూ తప్పనిసరి. డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ టెక్నాలజీలను వినియోగించడంద్వారానే ఖాతాదారులను సంతృప్తిపరచడం, సేవలను మరింత వేగవంతం చేయడం, బ్యాంకింగ్ సేవలను అందరికీ అందుబాటులోకి తేవడం, భారీవ్యాపార పరిమాణాన్ని సాధించడం సాధ్యమౌతాయన్న విషయాన్ని నిపుణులందరూ అంగీకరిస్తున్నారు.

చిన్న పెద్ద తేడాలేకుండా బ్యాంకులన్నీ నవతరానికి చెందిన బ్యాంకింగేతర సంస్థలనుంచి కూడా పోటీని ఎదుర్కొంటున్నాయి. ఈ పోటీ ఫలితంగా అనేకరకాలైన సేవలు, సేవలనందించే సంస్థలు, అందుబాటులోకి రావడంతో వినియోగదారులు ఎంపిక చేసుకోడానికి ఎన్నో ప్రత్యామ్నాయాలు లభిస్తున్నాయి. ఇటీవలికాలంలో స్వల్పమొత్తాల చెల్లింపులకు కూడా నగదురహిత మార్గాలు అవసరం కావడంవల్ల కూడా డిజిటల్ బ్యాంకింగ్ ఆవశ్యకత మరింత పెరిగింది. చిన్నమొత్తాల చెల్లింపుల విషయంలో మొబైల్ ఆధారిత చెల్లింపులు వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకొంటున్నాయి. ఈ కారణంవల్ల కూడా బ్యాంకులు సత్వరమే డిజిటల్ బ్యాంకింగ్ మరింత ఎక్కువగా అనుసరించవలసి రావచ్చు.

బ్యాంకింగ్ అంటే ప్రజలనుండి డిపాజిట్లు సేకరించి, రుణాలివ్వడం మాత్రమే అనే సాంప్రదాయ విధానాలకు కాలం చెల్లింది. అధునాతన సాంకేత విజ్ఞానం అందుబాటులోకి రావడంతో బ్యాంకింగ్ వ్యాపారం, కార్యకలాపాలు గుణాత్మక పరివర్తన చెందాయి. బ్యాంకింగ్ ఉత్పత్తులు సరికొత్త మార్పులు చేర్పులు సంతరించుకొని వివిధ తరగతులకు చెందిన ఖాతాదారుల అవసరాలను తీర్చగలుగుతున్నాయి. ఖాతాదారులను ఆకట్టుకొంటూ లాభదాయకతను కూడా పెంచుకోడానికి బ్యాంకులు ఖర్చులను తగ్గించుకొనే పద్ధతులను అన్వేషిస్తున్నాయి. ఈ అన్వేషణలో డిజిటల్ పరిజ్ఞానం బ్యాంకులకు ఎన్నో ప్రత్యామ్నాయాలను ఆవిష్కరించింది. ఇంటర్నెట్, టాబ్లెట్స్, మొబైల్స్ లాంటి ఎన్నో ఉపకరణాల ఫలితంగా ఖాతాదారులు బ్యాంకు శాఖలు, ఏ.టి.ఎమ్.లకు దూరమౌతున్నారు. ఈ డిజిటల్ శకం బ్యాంకులకు ఎన్నో కొత్త అవకాశాలను కల్పించడమే కాకుండా వివిధ ప్లాట్ ఫార్మ్ స్‌లో ఖాతాదారులను సంతృప్తిపరచడమనే సవాలును కూడా వాటి ఎదుట నిలుపుతోంది. డిజిటల్ ఛానల్స్ వల్ల ఎన్ని ప్రయోజనాలున్నా ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది మధ్య వ్యక్తిగత సంబంధాలు పూర్తిగా లుప్తమై పోవడమే కాకుండా భద్రతా పరమైన సమస్యలు కూడా ఎదురౌతున్నాయి. ఎన్ని సమస్యలున్నా విస్తృత ప్రజానీకాన్ని బ్యాంకింగ్ సేవల పరిధిలోకి తేవడానికి, అంతర్జాతీయ పోటీకి తట్టుకొని అభివృద్ధి సాధించడానికి డిజిటల్ పరిజ్ఞానాన్ని అవలంబించి కొత్త తరం ఖాతాదారులు అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా సరికొత్త సేవలను, ఉత్పత్తులను రూపొందించక తప్పదని బ్యాంకింగ్ రంగ నిపుణులు భావిస్తున్నారు.

## HEALTH COLUMN

*World Oral Health Day: 5 Hygiene Rituals You Must Follow Daily*

**Highlights**

- World Oral Health Day is celebrated globally every year on 20th March
- It was launched in 2013 by the FDI World Dental Federation
- Here's a list of 5 things you should do daily to maintain oral hygeine

Keeping your teeth, gums and mouth clean and healthy is an important part of your daily hygiene routine. In order to create awareness about oral health and the importance of oral hygiene, World Oral Health Day is celebrated globally every year on 20th March. It was launched in 2013 by the FDI World Dental Federation that organises several campaigns across various countries. There are several risk factors for oral disease like high intake of sugar, tobacco, use or drinking too many fizzy drinks. But taking care of your teeth on a day to day basis can easily help you prevent them. In celebration of the World Oral Health Day 2017, here's a quick list five things you should do daily to keep your teeth clean and maintain good oral health. In the hustle-bustle of our daily lives, we tend to ignore these basic routines but if done regularly they will definitely help keep the dentist away.

**1. Floss regularly**

No matter how many times in a day you brush your teeth, there are some areas where you just can't reach without flossing. Flossing helps to remove the food bits and plaque that gets accumulated between your teeth and below the gum line. However, don't floss more than once a day as it may damage your gums.

**2. Oil pulling**

To whiten your teeth and maintain healthy gums, Ayurveda suggests that you practice oil pulling every day. It is the practice of it involves swishing a kind of edible oil in your mouth for a couple of minutes and then spitting it out. The best time to do it is in the morning before breakfast on an empty stomach. Usually sesame oil or mustard oil is considered good for oil pulling.

**3. Use a tongue scraper**

You may have not known this but your tongue is associated with the thyroid, lungs, heart, kidneys, stomach, and the colon! Cleaning your tongue every day helps in removing the bacteria, improves your taste buds and reduces bad breath. Use a stainless steel scraper to stroke your tongue from back forward at least 7-8 times.

**4. Take your time to brush**

We know that we should brush twice a day but it is also important use the right kind of tooth brush and make sure you change it every three months. Take your time to brush, at least 2-3 minutes, cleaning all the areas surfaces of your teeth - the sides and the chewing surface on top. Don't brush too hard or too often.

**5. Drink enough water**

It is very important to keep your mouth moist at all times. A dry mouth increases your risk for plaque accumulation and gum disease. Drink enough water to support the production of saliva which helps in keeping the sensitive tissues moist, aids digestion, fights mouth germs and prevents tooth decay.

## OUR BLUE PLANET

The Earth is a planet of transformations. It may appear static, but its land masses and oceans are in a state of constant change. Earthquakes and volcanoes reveal the titanic forces still active within the planet, while on its surface the oceans and a protective atmosphere help to shape the land and provide an environment within which life can flourish. During a period of climate change it is even more important that we understand the processes at work in and on our planet to make sure it remains a good place to live for generations to come.

## VIGILANT - CARTOON



# e-CIRCULARS ISSUED DURING JUNE - 2017

REVISION OF INTEREST RATES ON FOREIGN CURRENCY NON-RESIDENT (BANKS) A/CS (FCNR (B)) RESIDENT FOREIGN CURRENCY (RFC) A/CS W.E.F. 01ST JUNE, 2017
NBG/PBBU/NRI-GEN/8/2017 - 180 DATED 1/06/2017

REVISION IN SERVICE CHARGES
NBG/BOD-SC/12/2017 - 18 DATED 01/06/2017

TAX DEDUCTED AT SOURCE (TDS) ON CERTAIN PAYMENTS BY THE BANK FINANCIAL YEAR 2017-18
CFO/FRT-TAX/4/2017 - 18 DATED 02/06/2017

MARGINAL COST OF FUNDS BASED LENDING RATES (MCLR), WITH EFFECT FROM 01.06.2017
CCO/CPPD-ADV/23/2017 - 18 DATED 02/06/2017

WITHDRAWAL OF SAFE CUSTODY FACILITY OF TERM DEPOSIT RECEIPTS
NBG/S&P-MISC/2/2017 - 18 DATED 02/06/2017

STATE BANK DEBIT CARDS STANDARD OPERATING PROCEDURE FOR DEBIT CARD ISSUANCE
CS&NB/CS&NB-DEBITCRD/6/2017-18 DATED 02/06/2017

STAFF DEPOSIT ACCOUNTS PROVISION FOR PAYMENT OF ADDITIONAL INTEREST RATE
CDO/P&HRD-IR/21/2017 - 18 DATED 15/06/2017

HOME LOAN INTEREST RATES- REVIEW
NBG/RE,H&HD-HL/14/2017 - 18 DATED 15/06/2017

IMPLEMENTATION OF GOODS AND SERVICE TAX (GST) CAPTURE OF GSTIN OF CUSTOMERS AND VENDORS IN CBS
CFO/FRT-TAX/5/2017 - 18 DATED 16/06/2017

REVISION OF SAVINGS BANK ACCOUNT OPENING FORM FOR RESIDENT INDIVIDUALS
NBG/PBU/LIMA-SB/6/2017 - 18 DATED 16/06/2017

BASIC SAVINGS BANK DEPOSIT (BSBD)ACCOUNT MODIFICATIONS IN THE FEATURES.
NBG/PBU/LIMA-SB/7/2017 - 18 DATED 21/06/2017

MOBILE BANKING: STATE BANK ANYWHERE (PERSONAL/SARAL/ CORPORATE) EMPLOYEE INCENTIVISATION CAMPAIGN - MOBILE CHAMPIONS
CS&NB/CS&NB-MBS/9/2017 - 18 DATED 21/06/2017

MASTER CIRCULAR ON BANKING FACILITIES TO VISUALLY CHALLENGED REVIEW / UPDATION AS ON 01.04.2017
NBG/S&P-MISC/3/2017 - 18 DATED 27/06/2017

MANUAL ON LOANS AND ADVANCES UPDATED AS ON 31ST MARCH 2017
CCO/CPPD-ADV/31/2017 - 18 DATED 28/06/2017

INCENTIVE SCHEME FOR MERITORIOUS CHILDREN OF STAFF PURSUING PROFESSIONAL COURSES AT ELITE INSTITUTES IN INDIA EXTENSION OF TIME FOR SUBMISSION OF FRESH APPLICATIONS
CDO/P&HRD-IR/26/2017 - 18 DATED 29/06/2017

INTEREST RATES ON RETAIL DOMESTIC TERM DEPOSITS (BELOW RUPEES ONE CRORE) W.E.F. 1ST JULY 2017
CFO/IT-ALM-INTEREST/2/2017 - 18 DATED 30/06/2017

IMPLEMENTATION OF RBI GUIDELINES ON CENTRAL KNOW YOUR CUSTOMER REGISTRY (CKYCR)
NBG/RE,H&HD-CSI/17/2017 - 18 DATED 30/06/2017

PRINTING OF SB A/C PASS BOOK IN HINDI
CDO/OLD-OL POLICY/2/2017 - 18 DATED 30/06/2017

MARGINAL COST OF FUNDS BASED LENDING RATES (MCLR), BASE RATE AND SBAR WITH EFFECT FROM 01.07.2017
CCO/CPPD-ADV/35/2017 - 18 DATED 30/06/2017

MARGINAL COST OF FUNDS BASED LENDING RATES (MCLR), BASE RATE AND SBAR WITH EFFECT FROM 01.07.2017
CCO/CPPD-ADV/37/2017 - 18 DATED 30/06/2017

UNIFIED PAYMENT INTERFACE SBI PAY INCENTIVE BASED CAMPAIGN FOR STAFF UPI CHAMPIONS
CS&NB/CS&NB-DIGITAL BA/11/2017 - 18 DATED 30/06/2017

## BANKING UPDATES

- The Reserve Bank of India (RBI) eased the norms of setting up bank branches and said branches manned by either bank's staff or its business correspondents where services are provided for a minimum of four hours per day for at elast five days a week will be called a banking outlet.
- "A banking outlet which does not provide delivery of service for a minimum of four hours perday and for at least five days a week will be considered a part-time banking outlet".
- RBI clarifed that ATMs, e-lobbies, bunch note acceptor machines (BNAM), cash deposit machines (CDM), e-kiosks and mobile branches will not be treated as banking outlets. (FE)
- The Reserve Bank of India has advised all agency banks to record the pension payment order (PPO) numbers on the passbook of pensioner/ family pensioners.

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.